TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 206 | ఆదివారం 19-07-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

# 'స్కైరూట్' హీరోలు..

## రూమ్‌మేట్స్ నుంచి రాకెట్ రూపకల్పన వరకు!



- స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన విక్రమ్-1 రాకెట్ విజయవంతంగా ప్రయోగం.
- ఇది భారతదేశపు తొలి స్వదేశీ ఆర్బిటల్ క్లాస్ ప్రైవేట్ రాకెట్.
- వ్యవస్థాపకులు ఇద్దరూ ఇస్రోలో శాస్త్రవేత్తలుగా పనిచేశారు.
- ఐఐటీ రోజులలో మొదలైన పరిచయం, ఇస్రోలో రూమ్‌మేట్స్‌గా మారడం వారి వ్యాపార ప్రయాణానికి బాట వేసింది.
- చిన్న, మధ్యస్థాయి ఉపగ్రహాల కోసం రాకెట్ల మార్కెట్‌లో అవకాశాన్ని గుర్తించి సంస్థను స్థాపించారు.

2లో



# ఇది మొదటి అడుగు మాత్రమే

## స్కైరూట్ ఫౌండర్స్‌తో ప్రధాని మోదీ



- విక్రమ్-1 ప్రయోగం విజయవంతం
- స్కైరూట్ ఫౌండర్స్‌ను అభినందించిన ప్రధాని మోదీ.
- "ఇది మొదటి అడుగు మాత్రమే" అని మోదీ వ్యాఖ్య.
- అంతరిక్ష రంగంలో భారత్ స్వావలంబనకు ప్రశంసలు.
- స్కైరూట్ బృందంలో ఎక్కువమంది యువ ఇంజినీర్లు.

భారత అంతరిక్షరంగంలో ప్రైవేటు రంగానికి ఘనమైన బాటలు పడ్డాయి. ప్రముఖ స్పేస్‌టెక్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్ ' పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1 విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. దీంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ఈ ప్రయోగం అనంతరం ప్రధాని నరేంద్రమోదీ కి కాల్ చేసి స్కైరూట్ వ్యవస్థాపకులు పవన్‌కుమార్ చందన, నాగ్ భరత్ మాట్లాడారు.
"అనుకున్న సమయానికంటే ముందుగానే మీ లక్ష్యాలను సాధించారు. ఈ ప్రయోగాన్ని నేను వీక్షించాను. ఇందులో భాగమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. ఈ మిషన్ మొదటి అడుగుమాత్రమే. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలి" అని మోదీ వారిని ప్రశంసించారు. అంతరిక్ష రంగంలో స్వావలంబన సాధించగలమని ప్రపంచానికి చూపించారని కొనియాడారు. ఈ దేశ ఆకాంక్షలను మోసుకెళ్లడమే కాకుండా యువత కలలకు కొత్త ఆశలు తొడిగారని మెచ్చుకున్నారు. అలాగే తనను కలిసేందుకు స్కైరూట్ బృందాన్ని ఆహ్వానించారు.

2లో

## ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసేందుకు నిపుణుల కమిటీ

హైదరాబాద్: ఎల్‌నినో ప్రభావాన్ని అంచనా వేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి అధ్యక్షుడిగా, అధికారులు, శాస్త్రవేత్తలు, నిపుణులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది. రాష్ట్రస్థాయి ప్రణాళిక, తీసుకోవాల్సిన చర్యలను ఈ కమిటీ సిఫార్సు చేయనుంది. మరోవైపు ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో సిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ఐదుగురు మృతి ఘటనపై

## దిగ్భ్రాంతి

- డిప్యూటీ సిఎం పవన్, హోంమంత్రి అనిత సంతాపం



2లో

పోలవరం జిల్లా ఏటపాక మండల పరిధిలోని గొల్లగూడెం వద్ద గోదావరి నదిలో చేపల వేటకు వెళ్లి ఐదుగురు మృతి చెందిన ఘటన దిగ్భ్రాంతి కలిగించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పోలవరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నట్లు చెప్పారు.

# ప్రజాకవికి అపూర్వ గౌరవం ఇచ్చాము

## అందెశ్రీ కుటుంబానికి వాగ్దానాలన్నీ నెరవేర్చాం

'అందెశ్రీ స్మృతి వనం' శంకుస్థాపనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక సారథి, ప్రజాకవి డాక్టర్ అందెశ్రీకి తమ ప్రభుత్వం అపూర్వ గౌరవం ఇచ్చిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లో అందెశ్రీ అంతిమ సంస్కారాలు జరిగిన ప్రదేశంలో 'అందెశ్రీ స్మృతి వనం' ఏర్పాటుకు, అలాగే ఆయన విగ్రహ ప్రతిష్ఠాపనకు జయంతి రోజైన శు క్రవారం నాడు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భూమి పూజ చేసి, పునాది రాయి వేశారు.

2లో..

## కృష్ణపట్నం పోర్టులో ప్రమాదం.. సముద్రంలో కలిసిన క్రూడాయిల్




కృష్ణపట్నం: నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టులో ప్రమాదం సంభవించింది. పోర్టు రెండో నంబర్ బెర్త్ వద్ద పైపులైన్ పగలడంతో పెద్ద మొత్తంలో క్రూడాయిల్ సముద్రంలో కలిసిపోయింది. నిర్వహణ లోపమే ఈ ఘటనకు కారణమని ఆరోపణలు వస్తున్నాయి. క్రూడాయిల్ వృథాలో కాంట్రాక్టర్లు, పోర్టు అధికారులు, సిబ్బంది పాత్రపై యాజమాన్యం విచారణ చేపట్టింది.

## భర్తను హత్య చేసిన భార్య.. ఆరుగురు నిందితుల అరెస్టు




2లో

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

## జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏవీ



కొలువుల కుంభమేళా కాదు.. కుంభకోణాల కుంభమేళా ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నింపుతున్నాయి

2లో..

## పవన్ కళ్యాణ్‌కు లోకేశ్ పరామర్శ

త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. హైదరాబాద్ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న పవన్‌ను కలిసిన ఆయన.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఇటీవల ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో పవన్ కల్యాణ్ శస్త్రచికిత్స చేయించుకున్న సంగతి తెలిసిందే. ఆర్థోపెడిక్ సర్జన్, స్పోర్ట్స్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ దిన్షా పార్థీవాలా నేతృత్వంలో వైద్యుల బృందం పవన్ కుడి భుజానికి సర్జరీ చేసింది.


## అథ్లెట్ ప్రవల్లికకు సిఎం రేవంత్ అభినందనలు



చైనాలోని ఒర్డోస్‌లో జరిగిన తొలి ఆసియా అండర్-23 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ -2026లో మహిళల 4-400 మీటర్ల రిలే పోటీలో స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ ఆధ్వర్యంలోని గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని నరిమళ్ల ప్రవల్లికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి ప్రవల్లిక ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభినందించిన సిఎం క్రీడలకు తెలంగాణ కేంద్రంగా మారాలని అభినందించారు. ప్రవల్లికకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## సంగారెడ్డిలో దారుణం..

18 రోజుల పసికందును నేలకేసి కొట్టి చంపిన తండ్రి




జోగిపేట టౌన్: సంగారెడ్డి జిల్లా జోగిపేటలో దారుణం చోటు చేసుకుంది. 18 రోజుల పసికందును నేలకేసి కొట్టి.. కన్నతండ్రే హతమార్చాడు. సీఐ అనిల్ కుమార్ వెల్లడించిన వివరాల మేరకు..

2లో

# సంపాదకీయం

## దళితబహుజన వాదానికి కొత్త పిలుపు




అడకత్తెరలో పోకచెక్క అనే సామెత ఉంది. ముందు నుయ్యి, వెనుక గొయ్యి అనే సామెత కూడా ఉంది. ప్రస్తుతం ఈ సామెతలు అన్వయించే క్లిష్ట సందర్భంలో 'హిందూ దళిత బహుజనులు' ఉన్నారు.

దళిత బహుజన పౌరులందరూ నాస్తికులు కారు. వారికి మతం గురించిన ఆసక్తులు ఉంటాయి. వారు తమ మతాసక్తులు దెబ్బతినకుండా కాపాడుకోవడంలో ఏ తప్పూ లేదు. హిందూ దళిత బహుజనుల ఆసక్తులు రెండు: ఒకటి మతం, రెండు సామాజిక న్యాయం. కానీ హిందూ దళిత బహుజనులు ఈ రెండు ఆసక్తులనూ నెరవేర్చని రెండు భిన్న భావజాలాల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. వాటిల్లో ఒకటి ఆరెస్సెస్ హిందూ భావజాలం, రెండవది లౌకికవాద నాస్తిక దృక్పథం. ఈ రెండు దృక్పథాలు వారిలోని ఒక ఆసక్తిని నెరవేరిస్తే, ఇంకొక ఆసక్తిని నెరవేర్చే పరిస్థితి లేదు.

హింసను ఎదుర్కోవడం పట్ల గాంధీజీ జైనమత దృక్పథాన్ని ఆరెస్సెస్ భావజాలం నిరసిస్తుంది. మతం కంటే దేశానికే అగ్రతాంబూలం ఇస్తుంది. జైన, బౌద్ధ మతాలను భారతీయ మతాలుగా గుర్తిస్తోంది. మెజారిటీ ప్రజలైన హిందూ జాతి సాంస్కృతిక వైభవాన్ని గుర్తించి, వ్యక్తి సచ్ఛీలతకు, దేశభక్తికి పునాదులు వేస్తోంది. కానీ దళిత బహుజనుల సామాజిక న్యాయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నది. వర్ణధర్మాలను(వృత్తి ధర్మాలను) భగవద్గీత గుణకర్మలతో ముడిపెట్టింది కానీ, పుట్టుకతో (సవతీవసఙ్ఖుతీఎ ్రాతీశీటవంంఱశీఅ) ముడిపెట్టలేదు. ఈ విధంగా భగవద్గీతలో చెప్పినదే ఆధునిక చింతన కూడా! కానీ మధ్యయుగాలలో అమలైన 'సవతీవసఙ్ఖుతీఎ ్రాతీశీటవంంఱశీఅ'ను మాత్రమే ఆరెస్సెస్ స్థిరీకరించే ప్రయత్నం చేస్తోంది. ఇది హిందూ దళిత బహుజనుల సామాజిక న్యాయానికి పెనుప్రమాదం! కాబట్టి హిందూ దళిత బహుజనులు ఆరెస్సెస్ వైపు మొగ్గుచూపడం ఆరోగ్యకరం కాదు. ఆరెస్సెస్‌లోగానీ, దాని అనుబంధ రాజకీయపార్టీ బీజేపీలోగానీ వారిమత, సాంస్కృతిక ఆసక్తులు నెరవేరుతాయి కానీ, సామాజిక న్యాయం సమకూరదు.

ఇక రెండవది, లౌకికవాద నాస్తిక దృక్పథం. నాస్తికత్వం భౌతిక జీవితానికి తప్ప, అలౌకిక అన్వేషణకు ప్రాధాన్యం ఇవ్వదు, ఖండిస్తుంది కూడా. సెక్యులరిస్టులు కానీ, మార్క్సిస్టులు కానీ నాస్తికులైనవారు మతాన్ని అధ్యయనం చేయరు. అవసరం కూడా లేదు అనుకుంటారు. కానీ వీరికి మతం పట్ల గుడ్డి నిరాకరణ మాత్రం ఉంటుంది. ఇక్కడ ఒక ప్రమాదం పొంచివుంది. మతం గురించి తెలియనివాళ్లకు ఆ జాతి సంస్కృతి తెలియదు. సంస్కృతి తెలియనివాళ్లకు ఆ జాతి భావావేశాలూ అర్థం కావు. ఇటువంటి నాస్తిక మేధావుల మధ్య, వారి సంస్థలలో దళిత బహుజనుల మతభావాలు సహజంగానే దెబ్బతింటాయి. ప్రశ్నకు గురవుతాయి. దళిత బహుజనులకు తమ మతం పట్ల, తమ సంస్కృతి పట్ల ఉన్న భావావేశాలు, ఈస్థటిక్స్ నాస్తిక సమూహాల మధ్య సంతృప్తి పొందవు.

ఈ విధంగా తమ సామాజిక న్యాయాన్ని విస్మరించిన ఆరెస్సెస్, బీజేపీ ఒకవైపు; తమ జాతినీ, సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేసే నాస్తికవాదం మరొకవైపు-- ఈ రెండూ హిందూ దళిత బహుజనులకు ఆమోదయోగ్యం కాలేవు. ఈ క్రమంలోనే దళిత బహుజనులు ఈ రెండు భిన్నధృవాలకు మధ్యస్థంగా, స్వతంత్రంగా ఆలోచించక తప్పదు. ఆరెస్సెస్ శక్తులకు, నాస్తికవాద శక్తులకు దూరంగా తమ హిందూ దళిత బహుజన అస్తిత్వాన్ని ఆవిష్కరించుకోవాలి. దళిత బహుజనుల్లో కొందరికి హిందూ పదాన్ని జోడించడమే ఇష్టం ఉండదు. అందుకు క్రిస్టియన్, ఇస్లాం మేధావులకు, లౌకికవాదులు, మార్క్సిస్టులకు ఎవరి కారణాలు వారికి ఉన్నాయి. క్రిస్టియన్ మేధావులకు హిందూ దళితుల పట్ల అసహనం ఉండవచ్చు. హిందూ మతం వారిని గుళ్లకు దూరం చేసినా, ఊరి బయటకు తరిమినా ఇంకా ఆ మతాన్నే పట్టుకుని వేలాడుతున్నారని కోపం ఉండవచ్చు. ఈ కోపం సకారణమే. కాబట్టి మనం అర్థం చేసుకోనూవచ్చు. దళితులు, దళిత క్రిస్టియన్లు హిందూమతం పట్ల రియాక్షనరీస్‌గా మారడం సహజమే. అందుకు మనుధర్మ శాస్త్రమే కారణం. దీనిని హిందూ సమాజం బహిష్కరించవలసిందే!

ముస్లింల రియాక్షన్‌కు సామాజిక దౌష్ట్యాలు కారణం కాదు. హిందూమతం పట్ల వారి రియాక్షన్‌కు వారు నమ్మిన ఇస్లాం మతగ్రంథాలే కారణం. ముస్లింలు-- హిందూమతంలోని అస్పృశ్యతను ప్రశ్నిస్తారు. వర్ణధర్మాన్ని ప్రశ్నిస్తారు. మనుధర్మ శాస్త్రాన్ని దండిస్తారు. బ్రాహ్మణాధిక్యతను ఎత్తిచూపుతారు. ఈ విమర్శలన్నిటినీ హిందూ దళిత బహుజనులు ఆహ్వానిస్తారు, ఆమోదిస్తారు కూడా! మైనారిటీ మతాలతో హిందూ దళిత బహుజనులు సహజీవనాన్ని కోరుకుంటారు. సహజీవనానికి అవసరమైన సంస్కరణలను ఆ మతాల నుంచి కూడా ఆశిస్తారు. ముస్లింలు యుద్ధ జిహాద్‌ను ఖండించాలని, ప్రపంచాన్ని ఇస్లాం రాజ్యంగా మార్చాలనే అప్రజాస్వామికతను ప్రశ్నించాలని, అన్యమతాల పట్ల కాఫిర్లు అనే శత్రుభావాన్ని విడనాడాలని.. హిందూ దళిత బహుజనులు కోరుకుంటారు.

వర్తమానంలో హిందూ, ఇస్లాం శక్తులకు ఎవరి రాజకీయాలు వారికి ఉన్నాయి. ఎవరి వ్యూహాలు వారికి ఉన్నాయి. 2030 సంవత్సరం అంటూ ఒకరు, 2047వ సంవత్సరం అంటూ ఒకరు తమ వ్యూహాలు అమలు చేయబోయే కాల నిర్ణయాలు కూడా జరిగిపోతున్నాయి. ఈ ప్రమాదానికి విరుగుడు ఆరెస్సెస్, బీజేపీలు కాదు. నాస్తిక మార్క్సిస్టులూ కాదు. హిందూ, అబ్రహామిక్ మతాల మధ్య అపోహలు లేని సహజీవనమే ఇప్పుడు కావలసినది. ఇందుకు అనుగుణంగా ఎవరి మతాలను వారు సంస్కరించుకోవలె, శుభ్రపరచుకోవలె, ప్రజాస్వామ్యీకరించుకోవలె!

హిందూ దళిత బహుజనవాదం మధ్యయుగాల మతవ్యవస్థను నిరాకరిస్తుంది. తమ మతాన్ని ప్రజాస్వామ్యీకరించుకునేందుకు పోరాడుతోంది. బ్రాహ్మణాధిపత్యాన్ని అంగీకరించదు. అన్ని చారిత్రక కాలాల్లోనూ మతగ్రంథాలను కాపాడుతూ వచ్చిన బ్రాహ్మణుల చారిత్రక పాత్రను గుర్తిస్తుంది. దేశమా? మతమా? అంటే దేశానికే మొదటి ప్రాధాన్యం ఇస్తుంది! మతాల పండుగల్లోగానీ, గుళ్లల్లో, దర్గాల్లో, చర్చిల్లోగానీ.. అన్ని మతాల ప్రజలూ పాల్గొనే ఒక మహత్తర సన్నివేశాన్ని కలగంటుంది. తమకంటే ఎక్కువగా అణగదొక్కబడిన పీడితుల ప్రయోజనాలకే పెద్దపీట వేయవలె. ఆ తరువాతే తమ ప్రయోజనాలను గుర్తించుకోవలె. పీడనను నిర్వచించేది కులమూ కావచ్చు, కొన్ని సందర్భాల్లో ప్రాంతమూ కావచ్చు. పట్టణమూ, పల్లెటూళ్ల మధ్యగల అవకాశ వ్యత్యాసాలూ కావచ్చు. ఈ విశాల దృక్పథాన్ని కూడా హిందూ దళిత బహుజనవాదం ప్రోత్సహిస్తోంది. జాతీయ సంస్కృతిని పాటించడానికి ఏ మత సంస్కృతులూ, ఆచారాలూ అడ్డుపడే సందర్భాలు రాకూడదని కోరుకుంటోంది. పల్లె ప్రాంతాల్లోని మాదిగ, మాలల ఆధ్యాత్మిక హక్కుల పోరాటాన్ని మొదటి కార్యాచరణగా స్వీకరిస్తోంది.

హిందూ దళిత బహుజనవాదం ఏకశిలా సదృశమైన మతాన్ని కోరుకోదు. వేదాలు, ఉపనిషత్తులు, శైవం, వైష్ణవం వంటి వాటిని కోరుకుంటుంది. ముక్కోటి దేవతలు, ఎల్లమ్మ, ముత్యాలమ్మ వంటి గ్రామదేవతలు, ఆదివాసీల దేవుళ్లు అన్నిటినీ హిందూ బహుళత్వంలో భాగంగా స్వీకరిస్తుంది. యోగులు, సాధువులు.. సూఫీలు, క్రిస్టియన్ సన్యాసులు.. అందరికీ పూజ్యభావంతో మోకరిల్లుతుంది. భారతీయ కులసమాజాన్ని

# భర్తను హత్య చేసిన భార్య.. ఆరుగురు నిందితుల అరెస్టు

మొదటిపేజీ తరువాయి

కుప్పం పట్టణం: చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలం మల్లప్ప కొండపై నాలుగు రోజుల క్రితం ఓ మహిళ భర్తను చంపిన కేసులో పోలీసులు ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే నెపంతోనే ప్రియుడు గంగాధరతో కలిసి భర్త రమేష్‌ను హాసిని చంపినట్లు డీఎస్పీ పార్థసారథి వెల్లడించారు. ఈ హత్యలో గంగాధరకు సహకరించిన మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ హత్య కేసులో మరో ఇద్దరి పాత్ర ఉన్నట్లు అనుమానం రావడంతో వారి కోసం గాలింపు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ప్రమేయం ఉన్న పవన్ అనే నిందితుడిపై ఇప్పటికే పలు కేసులు ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని సూలగిరి పరిధి దేవసానపల్లెకు చెందిన రమేష్ హోసూరులో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. అతనికి కుప్పం నియోజకవర్గం బోయనపల్లెకు చెందిన హాసినితో రెండేళ్ల కిందట వివాహమైంది. వీరికి ఏడాది వయసున్న మౌలికశ్రీ సంతానం. ఈనెల 13న కుటుంబమంతా బోయనపల్లెకి వచ్చి, ఆ మరునాడు సంగనపల్లెలోని మల్లప్పకొండ మల్లేశ్వరస్వామి ఆలయానికని బైక్‌పై బయల్దేరారు. రాత్రయినా ఇంటికి రాకపోవడంతో హాసిని తల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆలయ సమీపంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా.. మొదట భర్త, పాపతో హాసిని బైక్‌పైన ఆలయానికి వెళ్లినట్లు కనిపించింది. తిరుగు ప్రయాణంలో భర్త తెచ్చిన బైక్‌పైనే మరో ఇద్దరు యువకులతో కలిసి తిరిగి వెళ్తున్నట్లు గుర్తించారు. వాటి ఆధారంగా అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా మల్లప్పకొండ ఘాట్ రోడ్డు సమీపంలో రమేష్ మృతదేహం లభించింది.

# పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఏపీ అత్యంత సురక్షిత

**-పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**

**"ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ముఖ్య అతిథిగా మంత్రి**

**సింగిల్ విండో విధానం ద్వారా శరవేగంగా పర్యాటక అనుమతులు**

అమరావతి, జులై 18 : భారతదేశ దేశీయ పర్యాటక రంగ అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యంత కీలకమైన భూమిక పోషిస్తోందని, పర్యాటక రంగాన్ని ఒక వ్యూహాత్మక ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం న్యూఢిల్లీలోని చాణక్యపురి 'హోటల్ జింజర్' వేదికగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నిర్వహించిన "ఆల్ ఇండియా చాప్టర్ ఛైర్మన్ల సమావేశం 2026"కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. "స్వదేశీ పర్యటన్ ? సశక్త్ భారత్" అనే ప్రధాన ఇతివృత్తంతో.. ఆంధ్రప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలపై ప్రత్యేక ఫోకస్‌తో జరిగిన సదస్సు లో మంత్రి దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకరంగ సేవల్లో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న ఎడిటిఓఐ సంస్థకు అభినందనలు తెలిపారు. దేశవ్యాప్తంగా 2,400 మందికి పైగా సభ్యులతో విస్తరించిన ఈ జాతీయ నెట్‌వర్క్, భారతీయ పర్యాటక రంగాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, అరకు లోయ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలను ఏడు ప్రధాన పర్యాటక హబ్‌లుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికం, తీరప్రాంతం (కోస్టల్), పర్యావరణం (ఎకో), బౌద్ధ వారసత్వం, గ్రామీణ సంస్కృతి కలగలిసిన అరుదైన పర్యాటక అనుభూతి ఆంధ్రప్రదేశ్ సొంతమని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి దివ్యక్షేత్రాల నుండి అరకు లోయ అందాలు, గండికోట గ్రాండ్ కాన్యన్, బెలుం గుహల వరకు ఎన్నో అద్భుతాలు రాష్ట్రంలో ఉన్నాయన్నారు.పర్యాటక రంగం కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా గ్రామాలు, తీరప్రాంతాలు, గిరిజన ప్రాంతాల వరకు విస్తరించి మహిళలకు, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని, స్థానిక వంటకాలు మరియు చేతివృత్తులకు ప్రాచుర్యం తెస్తుందని మంత్రి దుర్గేష్ నొక్కి చెప్పారు. అమరావతి, నాగార్జునకొండ, తొట్లకొండ, బొజ్జన్నకొండ వంటి బౌద్ధ వారసత్వ ప్రదేశాలతో పాటు విజయవాడ, శ్రీకాళహస్తి క్షేత్రాలను, కోనసీమ గ్రామీణ పర్యాటకాన్ని, మారేడుమిల్లి, కోరింగ వంటి పర్యావరణ పర్యాటక కేంద్రాల ప్రాధాన్యతను మంత్రి వివరించారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన కలంకారీ కళలు, కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, ఉప్పాడ-ధర్మవరం చేనేత వస్త్రాలు మరియు అరకు కాఫీ వంటి విశిష్ట ఉత్పత్తులను టూరిజం ప్యాకేజీలలో భాగం చేయాలని కోరారు. పర్యాటకులు ఏపీని కేవలం చూడటమే కాదు... ఇక్కడి సంస్కృతిని అనుభవించేలా చేయాలన్నారు.పర్యాటకులు ఎక్కువ రోజులు బస చేసేలా, ఎక్కువ ఖర్చు పెట్టేలా సరికొత్త హోమ్‌స్టేలు, ఎకో-లాడ్జ్‌లు, కారవాన్ టూరిజం మరియు అడ్వెంచర్ టూరిజం వంటి మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎడిటిఓఐ జాతీయ అధ్యక్షుడు వేద్ ఖన్నా, సంస్థ ముఖ్య ప్రతినిధులు, దేశంలోని వివిధ రాష్ట్రాల చాప్టర్ల ఛైర్మన్లు, పర్యాటక, హోటల్ రంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

**తెలంగాణలో లూటీ జరుగుతోంది**

**మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోంది**

**చాయ్ పే చర్చాను మరచిన రాహుల్**

**బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ ఘాటు విమర్శలు**

హైదరాబాద్,జూలై18: ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలిస్తానని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తప్పారని కేటీఆర్ తెలిపారు. రాహుల్ గాంధీకి తెలుగు రాదు.. మన బాధ తెల్వదు అని అన్నారు. అశోక్‌నగర్‌లో చాయ్‌పే చర్చా పెట్టింది అసలు రాహుల్‌గాంధీకి గుర్తుందా అని ప్రశ్నించారు. యువత తలరాత మారుస్తానని అబద్ధపు హామీలు ఇచ్చారని.. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీశారు. డిగ్రీ విద్యార్థినులకు స్కూటీలు ఏమయ్యాయి? విద్యా భరోసా ఏమైందని అడిగారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ జేబులు నిండుతున్నాయని.. తెలంగాణలో లూటీ జరుగుతోందని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణలో మొహబ్బత్‌కి దుకాణ్ కాదు.. ధోకేకా మకాన్ నడుస్తోందని ఆరోపించారు. కొలువుల కుంభమేళా అని చెప్పి.. కుంభకోణాల కుంభమేళా చేస్తున్నారని మండిడ్డారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన యువ సంగ్రామ సదస్సులో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉద్యోగాలు అడిగితే ఉరికించి కొడుతున్నారని కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ మండిపడ్డారు. డిసెంబర్ 9 నుంచి ఉద్యోగ పర్వం కాదు.. ఉన్మాదపర్వం చూపిస్తున్నారని అన్నారు. నిరుద్యోగుల పట్ల దౌర్జన్య కాండ కొనసాగుతోందని తెలిపారు. రాహుల్ గాంధీకి నిరుద్యోగుల ఆక్రోశం కనబడటం లేదా అని నిలదీశారు. నిరుద్యోగ అభ్యర్థుల శోకాలు వినిపించడం లేదా అని ప్రశ్నించారు. సిటీ సెంట్రల్ లైబ్రరీలో దాడులు, ఓయూలో నిర్బంధాలు కనిపించడం లేదా అని అడిగారు. ఢిల్లీలో రాజ్యాంగం చేత పట్టుకుని రాహుల్ గాంధీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్ నడిబొడ్డున ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుంటే పట్టించుకునే వారే లేరని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు వదిలిపెట్టనని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. నవంబర్ 22న అవినీతి సొమ్ముతో జాబ్ క్యాలెండర్‌పై యాడ్‌లు వేశారని గుర్తుచేశారు. కానీ ఇవాళ జాబులు లేవు.. జవాబులు లేవని విమర్శించారు. ఉద్యోగాలు లేవు.. క్యాలెండర్ మారినా.. జాబ్ క్యాలెండర్‌కు దిక్కు లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితాలుగా మారిందని విమర్శించారు. చరిత్రను మరిచిపోతే భవిష్యత్ తరాలు క్షమించవని హెచ్చరించారు. చరిత్రలు, ఇతిహాసాలు, పురాణాలు చదవాలని సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. తెలంగాణ ఉద్యమ

# 'స్కైరూట్' హీరోలు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ అంతరిక్షంలోకి ఉపగ్రహాలను తీసుకెళ్లేందుకు వీలుగా రాకెట్‌ను రూపొందించి చరిత్ర సృష్టించింది. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన తొలి ఆర్బిటాల్ క్లాస్ రాకెట్ 'విక్రమ్-1'ను నింగిలోకి పంపించింది. అయితే, ఈ ఘనత సాధించడంలో ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు, సంస్థ వ్యవస్థాపకులైన పవన్ కుమార్ చందన, నాగ భరత్‌లు కీలక పాత్ర పోషించారు. 'స్కైరూట్' పేరుతో అంకుర సంస్థతో తమ ప్రయాణాన్ని మొదలుపెట్టి అనతికాలంలోనే రూ.వేల కోట్ల విలువైన యూనికార్న్ స్థాయికి తీసుకెళ్లారు. తాజాగా రాకెట్ ప్రయోగం విజయవంతంతో అంతరిక్ష ప్రయోగాల్లో తమదైన ముద్ర వేసుకున్నారు.

**రూమ్‌మేట్స్‌గా మొదలై..**

హైదరాబాద్‌లో జన్మించిన పవన్ కుమార్ చందన స్థానికంగానే విద్యాభ్యాసం పూర్తి చేశారు. 2007లో ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ (మెకానికల్ ఇంజినీరింగ్) కోర్సులో చేరారు. క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఇస్రోలో శాస్త్రవేత్తగా ఉద్యోగం సంపాదించారు. అయితే, తనకు చిన్నప్పటి నుంచి సొంతంగా ఒక వ్యాపార సంస్థ స్థాపించాలనే ఆశ ఉండేదట. ఐఐటీలో చేరాక ఆ ఆశ ఇంకా బలపడిందని పవన్ ఓ సందర్భంగా పేర్కొన్నారు. తనలాంటి ఆలోచనా ధోరణే ఉన్న వ్యక్తి (నాగ భరత్ డాక) ఇస్రోలో సహ శాస్త్రవేత్తగా 'రూమ్ మేట్'గా రావటంతో సొంతంగా వ్యాపారవేత్తగా ఎదగాలనే తన కలను నిజం చేసుకొనేందుకు ఓ అవకాశం కలిగిందని చెప్పారు.

**ఇది మొదటి అడుగు మాత్రమే: స్కైరూట్ ఫౌండర్స్‌తో ప్రధాని మోదీ**

"త్రివేండ్రంలోని ఇస్రో క్యాంపస్ ఎంతో బాగుంటుంది. మంచి ఉద్యోగం, మంచి జీతం, ఇక్కడే రిటైరై పోవచ్చు అని తొలినాళ్లలో అనిపించేది. కానీ, వ్యాపారవేత్త కావాలని అంతర్లీనంగా ఉన్న ఆలోచన నెమ్మదిగా బయటకు వచ్చింది. అందుకు నాకు తెలిసిన అంతరిక్ష శాస్త్రమే అవకాశం కల్పించింది" అని పవన్ కుమార్ పేర్కొన్నారు. మరోవైపు, స్కైరూట్ ఏరోస్పేస్ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ నాగ భరత్ డాక ఐఐటీ మద్రాస్‌లో ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ (ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్) చేసి ఇస్రోలో శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. ఇద్దరూ కొన్నేళ్లపాటు ఇస్రోలో విధులు నిర్వహించారు."ఇస్రో ప్రధానంగా పెద్ద ఉపగ్రహాలు ప్రయోగించడానికి అవసరమైన భారీ రాకెట్లు ఉత్పత్తి చేస్తుంది. చిన్న, మధ్యస్థాయి ఉపగ్రహాలకు అనువైన రాకెట్లను ఉత్పత్తి చేయడం తక్కువ. ఇక్కడే వ్యాపారావకాశం ఉందని గమనించాం" అని పవన్, భరత్‌లు తెలిపారు. ఈ క్రమంలో ముఖేష్ బన్సల్ (మింత్రా వ్యవస్థాపకుడు)ను కలిశామని, ఆయన వెంటనే మూలధనాన్ని సమకూర్చడంతో ఇస్రో ఉద్యోగాన్ని వదిలేసి ఇద్దరం కలిసి స్కైరూట్ ఏరోస్పేస్‌ను ఏర్పాటు చేశామన్నారు.

# ఇది మొదటి అడుగు మాత్రమే

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ప్రధానికి కృతజ్ఞతలు చెప్పిన పవన్ కుమార్ చందన.. ఈ రాకెట్‌ను పూర్తిగా దేశీయంగా డిజైన్ చేశామని వెల్లడించారు. తమ బృందంలో ఎక్కువమంది యువతే అని.. వారి సగటు వయసు 28 ఏళ్లని తెలియజేశారు.

ఈ లాంచ్ లో భాగంగా మోదీ స్వహస్తాలతో 'వందేమాతరం' అని రాసిన పోస్ట్ కార్డును అంతరిక్షంలోకి పంపించారు. దాని గురించి మోదీ వద్ద పవన్ కుమార్ ప్రస్తావించారు. "మీ కార్డు కక్ష్యలోకి విజయవంతంగా చేరింది. వందేమాతరం కక్ష్యలోకి వెళ్లింది" అని చెప్పారు.

రోదసిలో స్కైరూట్ చరిత్ర.. 'విక్రమ్-1' విజయవంతం

ఆ కార్డుపై వందేమాతరం రాయడానికి గల కారణాలను ఈ సందర్భంగా మోదీ (గ్రావీ వీశీఱ) వివరించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో దేశభక్తిని రగిల్చిన ఈ గేయం 150 వసంతాలు పూర్తి చేసుకుంది. కార్డుపై ఆ గేయం పేరు రాయడానికి అది ఒక కారణం కాగా.. "అది ఎల్లప్పుడూ యువతకు స్ఫూర్తినిచ్చింది. మీరు ఆ స్ఫూర్తితోనే ముందుకుసాగుతున్నారు. ఇలాగే ఉన్నత శిఖరాలు అందుకునేలా ముందుకు ప్రయాణించండి. నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు.

# సంగారెడ్డిలో దారుణం..

మొదటిపేజీ తరువాయి

జోగిపేట పట్టణానికి చెందిన కృష్ణ, గౌరమ్మ దంపతులు.. పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొన్ని రోజులుగా వీరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇవాళ ఉదయం కూడా తన భార్యతో గొడవపడిన కృష్ణ.. పాలు తాగుతున్న బిడ్డను లాక్కొని.. చిన్నారి చెంపలపై కొట్టాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించింది. కోపోద్రిక్తుడైన కృష్ణ.. చేతిలో ఉన్న పసికందును నేలకేసి కొట్టాడు. గౌరమ్మ గట్టిగా కేకలు వేయడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న పసికందును జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# ఐదుగురు మృతి ఘటనపై దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. గోదావరి నదిలో ఐదుగురు మృతి చెందిన ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మృతిచెందిన ఐదుగురి కుటుంబాలకు హోంమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ చర్యలు అందేలా చూడాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆకాంక్షించారు.

# ప్రజాకవికి అపూర్వ గౌరవం ఇచ్చాము

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ... సాధారణంగా నాయకులు లేదా ప్రభుత్వాలు ఒక కార్యక్రమం చేసి ఆ తర్వాత వదిలేస్తుంటాయని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అలా కాదని, ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటుందని చాటిచెప్పారు. అందెశ్రీ దివంగతులైన వేళ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆయన పాడె మోసి ఒక కవికి ఇవ్వాల్సిన అపూర్వమైన నివాళిని అర్పించి, తమకున్న గౌరవాన్ని చాటారని గుర్తు చేశారు. ఒక నిరుపేద దళిత కుటుంబంలో పెరిగి, రాష్ట్రం కోసం తపించిన ప్రజా గాయకుడికి ఈ ప్రభుత్వం సముచిత మర్యాదను అందించిందన్నారు. ఆనాడు అందెశ్రీ అంత్యక్రియల సమయంలో ఆయన కుటుంబానికి ప్రభుత్వం ఏ ఐదు వాగ్దానాలనైతే ఇచ్చిందో, వాటిని మరచిపోకుండా, నేడు స్మృతివనానికి భూమి పూజ చేసే సమయానికే వాటన్నింటినీ నెరవేర్చిన ప్రజా ప్రభుత్వంగా నిలిచామన్నారు. అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇచ్చిన మాట ప్రకారం ఆయన కుమారుడు దత్తుకు బి.జె.ఆర్. డిగ్రీ కళాశాలలో ఉపన్యాసకుడిగా (లెక్చరర్) ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించామని తెలిపారు. అలాగే అందెశ్రీ రచించిన ప్రసిద్ధ కవితా సంకలనం 'నిప్పుల వాగు' 20 వేల కాపీలను ప్రభుత్వ పరంగా ముద్రించి పంపిణీ చేసేందుకు విద్యాశాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, ఆ పనులను పురోగతిలో పెట్టామన్నారు. ఆయన అంతిమ సంస్కారాలు జరిగిన ప్రదేశాన్ని స్మృతి వనంగా మారుస్తామని చెప్పిన విధంగానే నేడు ముఖ్యమంత్రి తో కలిసి భూమి పూజ నిర్వహించడంతో పాటు, అందెశ్రీకి పద్మశ్రీ అవార్డు ఇవ్వాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా సిఫార్సు కూడా చేయడం జరిగిందని వివరించారు. నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రతి ఒక్కరినీ కదిలించిన అందెశ్రీ కలం నుంచి జాలువారిన 'జయ జయహే తెలంగాణ' పాటను అధికారిక రాష్ట్ర గీతంగా ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఏ కార్యక్రమం జరిగినా ఈ పాటను వినేలా మరియు వినిపించేలా ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తున్నదని వివరించారు.

# వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

- తాగునీటి అవసరాలకు రిజర్వాయర్ల నీటిని వినియోగించాలని ఆదేశం
- ఫాం పాండ్స్, బోర్‌వెల్ రీచార్జ్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచన
- ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే తప్పనిసరిగా పాటించాలని ఆదేశం
- సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచన

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ప్రజాదివాస్ జూలై 18

ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాతం కారణంగా జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఈ అంశంపై శనివారం నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఎంపీడీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని కలెక్టర్ తెలిపారు. ఎగువ మానేరు రిజర్వాయర్‌లో 0.612 టీఎంసీలు, మల్కపేట రిజర్వాయర్‌లో 1.33 టీఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్‌లో 1.45 టీఎంసీలు, మిడ్ మానేరు రిజర్వాయర్‌లో 7.44 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహాలు లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న నీటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు.రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో నీటి నిల్వలు తక్కువగా ఉండటంతో సాగునీటి లభ్యత పరిమితమయ్యే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులు స్వల్పకాలిక పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో ఫాం పాండ్స్, బోర్‌వెల్ రీచార్జ్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫాం పాండ్స్ ద్వారా భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. అర్హులైన రైతులు తమ పొలాల్లో ఫాం పాండ్స్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో బోర్‌వెల్ రీచార్జ్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పెరుగుదల ద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు.ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేను తప్పనిసరిగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షం కురిసిన మరుసటి రోజు ప్రత్యేక డ్రైడే నిర్వహించి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత,



పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజనల్ వ్యాధుల నివారణపై ప్రచారం నిర్వహించాలని, భోజనానికి ముందు, తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, నీటిని మరిగించి చల్లార్చిన తర్వాత తాగడం వంటి అంశాలపై ప్రజలకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, పశుసంవర్ధక శాఖ అధికారులు పశుగ్రాసం, దాణా కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితర అధికారులు పాల్గొన్నారు.

# రెండు వాహనాలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

- ఫాజూల్‌నగర్ - నల్లగొండ గ్రామాల మధ్య రోడ్డు ప్రమాదం
- క్షతగాత్రుడు వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలింపు

వేములవాడ /ప్రజాదివాస్ జూలై 18



వేములవాడ రూరల్ మండల పరిధిలో శనివారం ఒక రహదారి ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని ఫాజూల్‌నగర్ - నల్లగొండ గ్రామాల మధ్య ద్విచక్ర వాహనాన్ని మరో వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ప్రమాదానికి గల కారణాలు, బాధితుడి వివరాలు ఇంకా పూర్తిస్థాయిలో తెలియాల్సి ఉంది.

# జిల్లాలోని రేషన్ కార్డుదారులకు అలర్ట్.. ఈ నెల 31 లోగా ఈ-కేవైసీ తప్పనిసరి

- గడువు దాటితే రేషన్ సరఫరా నిలిపివేత
- సిరిసిల్ల జిల్లా పౌర సరఫరాల అధికారి వెల్లడి

రాజన్న సిరిసిల్ల జిల్లా/ప్రజాదివాస్ జూలై 18



సిరిసిల్ల జిల్లాలోని రేషన్ కార్డుదారులు తమ ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం తుది గడువును ప్రకటించింది. జిల్లాలో ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయని వారందరూ ఈ నెల జూలై 31వ తేదీ లోగా ఖచ్చితంగా పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. లబ్ధిదారుల సౌకర్యార్థం జిల్లాలోని అన్ని రేషన్ దుకాణాలలో ఈ-కేవైసీ సేవలను అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. స్థానిక లబ్ధిదారులతో పాటు పోర్టబిలిటీ విధానం ద్వారా ఇతర ప్రాంతాల నుండి రేషన్ పొందుతున్న వారు కూడా తప్పనిసరిగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే ఈ-కేవైసీ పురోగతిపై ఉన్నతాధికారుల సమీక్షా సమావేశం జరగనున్న నేపథ్యంలో, లబ్ధిదారులు ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే తమ సమీపంలోని రేషన్ దుకాణాన్ని సంప్రదించి బయోమెట్రిక్ ద్వారా ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి కోరారు.

# వేములవాడ KTS SCHOOL: కృష్ణవేణి (సరస్వతి బ్రాంచ్) పాఠశాలలో ఘనంగా 'గోరింటాకు వేడుకలు'

- ఆషాఢ మాసం సందర్భంగా సంప్రదాయ శోభ
- విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకే నిర్వహణ
- ప్రిన్సిపాల్ ప్రశాంతి వెల్లడి

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 18



వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (సరస్వతి బ్రాంచ్)లో ఆషాఢ మాసం సందర్భంగా 'గోరింటాకు (మెహందీ) స్పెషల్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వారిలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. ప్రీ-ప్రైమరీ నుండి 7వ తరగతి వరకు గల విద్యార్థినులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని చేతులకు అందమైన గోరింటాకు డిజైన్లు వేసుకున్నారు. దీంతో పాఠశాల ఆవరణ సంప్రదాయ శోభతో, పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ.. గోరింటాకు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర వికాసానికి, సృజనాత్మకతకు మరియు విలువలతో కూడిన వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు నిరంతరం ప్రోత్సాహం అందించిన పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణకు, అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు, సిబ్బందికి, సహకరించిన తల్లిదండ్రులు మరియు ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడలో కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా గోరింటాకు మ్యాజిక్ కార్యక్రమం

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 18



వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (మెయిన్ బ్రాంచ్)లో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శనివారం"గోరింటాకు (మెహందీ) మ్యాజిక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడంతో పాటు వారిలో సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అందమైన గోరింటాకు డిజైన్లను రూపొందిస్తూ తమ ప్రతిభను ప్రదర్శించగా, పాఠశాల ఆవరణ సంప్రదాయ శోభతో, పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని వాటిని ఆచరించడం ఎంతో అవసరమని, ఇటువంటి కార్యక్రమాలు వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ఉపాధ్యాయులు, సిబ్బంది, సహకరించిన తల్లిదండ్రులు, ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులందరికీ పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రగిరిలో రైతుల అవగాహన సమావేశం.. ఎల్‌నినో ప్రభావంపై కీలక సూచనలు

- వరి సాగు తగ్గించాలని సూచించిన అధికారులు.. పెసలు, మినుములు, కందుల సాగుకు ప్రోత్సాహం

వేములవాడ మండలం/ ప్రజాదివాస్ జూలై 18

వేములవాడ మండలంలోని చంద్రగిరి గ్రామంలో వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, పంటల ఎంపిక, సాగు విధానాలపై రైతులకు విలువైన సూచనలు అందించారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అధిక నీటి అవసరం ఉండే వరి సాగును సాధ్యమైనంత వరకు తగ్గించాలని రైతులకు సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల మెట్ట పంటలను ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు.పెసలు,



మినుములు, కందులు వంటి పప్పుధాన్యాల సాగు రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా భూమి సారాన్ని పెంపొందించడంలో కూడా దోహదపడుతుందని వివరించారు. వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకుంటే నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు.అలాగే మండల వ్యవసాయ కార్యాలయంలో కంది విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సాగు చేయాలనుకునే రైతులు ఆలస్యం చేయకుండా వెంటనే విత్తనాలు పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలు, సాంకేతిక సలహాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సమావేశంలో రైతులు తమ సందేహాలను అధికారులను అడిగి



తెలుసుకున్నారు. ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పు, విత్తనాల ఎంపిక, ఎరువుల వినియోగం వంటి అంశాలపై అధికారులు రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. రైతులు కూడా ఈ సూచనలను పాటిస్తూ పరిస్థితులకు అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, చంద్రగిరి గ్రామ సర్పంచ్ సంజన, వ్యవసాయ సంఘం ప్రతినిధులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతుల ఆదాయాన్ని కాపాడుతూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయం చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన (టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.) కార్యనిర్వాహక ఇంజనీర్ రవీందర్..



ప్రజాదివాస్
హనుమకొండ జిల్లా టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. (తెలంగాణ గిరిజన సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ) కార్యనిర్వాహక ఇంజనీర్ (ఈ.ఈ.)గా విధులు నిర్వహించి, ఇటీవల నిజామాబాద్--కామారెడ్డి జిల్లాల టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. కార్యనిర్వాహక ఇంజనీర్‌గా బదిలీపై బాధ్యతలు స్వీకరించిన రవీందర్ శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ ను కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవీందర్ జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంబంధించి జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని తెలిపారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ నూతన బాధ్యతలు చేపట్టిన రవీందర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత..

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన జోగిపేట సిద్దవ్వ ఇటీవల మరణించగా, ఆమె కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న 12వ వార్డ్ సభ్యుడు పందిరి శ్రీకాంత్ రెడ్డి స్పందించారు. ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ శనివారం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కష్టకాలంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా వారికి ధైర్యం కల్పించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ సభ్యుడు పందిరి శ్రీకాంత్ రెడ్డి, శివనూరి నర్సింలు, రొడ్డ బాబు లావణ్య, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రొడ్డ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతర్ల రాజిరెడ్డి, నవీన్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా 'హరిత భారత్'

- పర్యావరణ పరిరక్షణతోనే మానవాళికి రక్షణ

వేములవాడ/ప్రజాదివాస్ జూలై 18
వేములవాడ శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం 'హరిత భారత్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల




ఆవరణలో ఉత్సాహంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి మాట్లాడుతూ.. 'వృక్షో రక్షిత రక్షితః' అనే నానుడిని గుర్తు చేస్తూ, ప్రకృతిని మనం కాపాడితేనే అది మనల్ని రక్షిస్తుందని పేర్కొన్నారు. మానవ జీవితంలో చెట్ల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ, పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మరో ప్రిన్సిపాల్ మమత మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్నతనం నుంచే ప్రకృతి పట్ల అవగాహన, ప్రేమను పెంపొందించేందుకు శ్రీ చైతన్య యాజమాన్యం ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్లు సునీల్ కుమార్, మమత, డీన్ అంజయ్య, సి-బ్యాంచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవళిక, శివాని, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ హరీష, అరుణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్, పీఈటీలు సుధాకర్, మారుతి, కవిత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సెకండ్‌హ్యాండ్ మొబైల్ కొనుగోలు సమయంలో ఆధార్‌తో పాటు పూర్తి వివరాలు నమోదు చేయాలి.

- దొంగిలించిన మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠిన చర్యలు.
- మొబైల్ దొంగల సమాచారమిస్తే ప్రశంసాపత్రంతో సత్కారం.
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ప్రజాదివాస్ జూలై 18
మొబైల్ షాప్ యజమానులు సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లు కొనుగోలు లేదా ఎక్స్ఛేంజ్ చేసే సమయంలో విక్రయించే వ్యక్తి యొక్క ఆధార్ కార్డు తో పాటుగా పూర్తి వివరాలు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మొబైల్ షాప్స్ యజమానులకి సూచించారు. ఈసందర్భంగా శనివారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పలు మొబైల్ షాప్స్ మరియు రిపేర్ షాప్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లాలో వివిధ సందర్భాల్లో దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ అమ్మడానికి లేదా ఎక్స్ఛేంజ్ చేయడానికి వచ్చిన వారి పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తు వారి యొక్క ఆధార్ కార్డ్ తో పాటుగా పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా లేదా దొంగిలించిన మొబైల్ ఫోన్ల విక్రయానికి ప్రయత్నిస్తున్నట్లు అనుమానం వచ్చినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. మొబైల్ ఫోన్ దొంగలను పట్టించడంలో లేదా వారి ఆచూకీ పోలీసులకు అందించడంలో సహకరించిన మొబైల్ షాప్ యజమానులకు జిల్లా పోలీసుల తరఫున ప్రశంసాపత్రం అందజేయడం జరుగుతుందన్నారు.
సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే సమయంలో సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుంచి తప్పనిసరిగా బిల్లు లేదా రసీదు తీసుకోవాలని , తక్కువ ధరకు లభిస్తుందనే ఆశతో దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తెలియక కొనుగోలు చేసి అమాయక ప్రజలు చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొబైల్ ఫోన్ విక్రయించాలనుకునే వారు సంబంధిత కంపెనీల స్టోర్ లలో ఎక్స్ఛేంజ్ లేదా చట్టబద్ధమైన విక్రయ కేంద్రాల ద్వారానే విక్రయించాలని, తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా కొనుగోలు చేసే షాపులకు విక్రయించవద్దని సూచించారు. ఇటువంటి దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున





ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అందరి సహకారంతోనే మొబైల్ ఫోన్స్ రికావరిలో దక్షిణ భారతదేశంలో మొదటి స్థానం,రాష్టంలో వరుసగా మూడవ సంవత్సరం మొదట స్థానంలో నిలవడం జరిగిందని,అందరి సహకారంతోనే నేరాల నియత్రించవచ్చని తెలిపారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే జజు×= పోర్టల్ ( ష్ట్రజూం://షషష.ఎవఱతీ.ప్రశీజ.ఱఅ ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎస్పీ వెంట ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుల్ రాజాతిరుమలేష్, మొబైల్ షాప్స్ యజమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ముస్తాబాద్/ జూలై 18 ప్రజా దివాస్
ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ముస్తాబాద్ మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల రాజు జిల్లా కార్యదర్శి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజేయడం మాకు ఎంతో ఆనందంగా ఉంది అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుంది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా



వేలాది కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గుతోంది. ఇది ప్రజల పట్ల ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం. ముస్తాబాద్ మండలంలో దాదాపు 71 చెక్కుల గాను 32 లక్షల రూపాయలు బాధితులకు సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఢ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సంగీతం శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి ఏళ్ళ బాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు అలాగే కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో 14 మంది నిరాశ్రయుల రెస్క్యూ

- స్నానం, హెయిర్ కటింగ్, కొత్త బట్టలు పంపిణీ
- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు
- కోర్టు ఆదేశాలతో ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రికి తరలింపు

జగిత్యాల జిల్లా/ ప్రజాదివాస్ జూలై 18
జగిత్యాల పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వీధుల్లో నిరాశ్రయులుగా జీవిస్తూ, మతిస్థిమితం కోల్పోయిన 14 మంది అనాథలకు అండగా నిలిచారు. వారికి కొత్త జీవితాన్ని అందించే దిశగా ప్రత్యేక రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో పట్టణ పోలీసులు వీధుల్లో తిరుగుతున్న 14 మంది అనాథలు, మానసిక స్థితి సరిగా లేని వ్యక్తులను గుర్తించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. వారికి హెయిర్ కటింగ్, స్నానం చేయించి, కొత్త బట్టలు తొడిగించారు. వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించేందుకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించారు.
వారందరినీ కోర్టులో హాజరు పరిచి, కోర్టు ఆదేశాలతో మెరుగైన వైద్యం, మానసిక సంరక్షణ కోసం హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. స్థానిక స్వచ్ఛంద సేవా సంస్థల




ప్రతినిధులు, వైద్య సిబ్బంది సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. నేర నియంత్రణకే పరిమితం కాకుండా నిస్సహాయ స్థితిలో ఉన్న నిరాశ్రయులకు అండగా నిలిచిన జగిత్యాల పోలీసులను స్థానికులు అభినందించారు.

## జిల్లెల్ల వెంకటేష్ కు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేత

- మైసమ్మ యూత్. ముచ్చర్ల బ్రదర్స్ ఆర్థిక సహాయం
- యువతను అభినందించిన గ్రామస్తులు

ముస్తాబాద్/ జులై 18 ప్రజా దివాస్
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన జిల్లెల్ల వెంకటేష్ కిడ్నీ సంబంధిత వ్యాధి తో బాధపడుతూ సందర్భంలో మెరుగైన వైద్యం కోసం గ్రామ ఉపసర్పంచ్ కోలా కృష్ణ ఆధ్వర్యంలో మైసమ్మ యూత్ సభ్యులు 20 వేల రూపాయలు మరియు ముచ్చర్ల బ్రదర్స్ సురేష్ మహేష్ నరేష్ 10000 పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంకటేష్ కుటుంబానికి అందజేయడం జరిగింది మానవత దృక్పథంతో యువత ఆపదలో ఉన్నవారికి తోసిన ఆర్థిక సహాయాన్ని అందించి కుటుంబానికి అండగా నిలిచారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



# నూతన బాధ్యతలు స్వీకరించిన పోలీసు అధికారులకు ఎస్పీ అభినందనలు..

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో నూతన బాధ్యతలు స్వీకరించిన పలువురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు. బిక్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్వోగా ఎస్. అనిల్, రాజంపేట ఎస్హెచ్వోగా డి. ఆంజనేయులు, మాచారెడ్డి ఎస్హెచ్వోగా కె. విజయ్, బీబీపేట ఎస్హెచ్వోగా నవీన్ చంద్ర, బాన్సువాడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా శిరీష బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశమని పేర్కొన్నారు. ప్రతి అధికారి ప్రజల పట్ల బాధ్యతాయుతంగా,



పారదర్శకంగా వ్యవహరిస్తూ నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా స్వాగతించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెంపొందించేలా ఫ్రెండ్లీ పోలీసింగ్ను అమలు చేయాలని, అదే సమయంలో నేరాల నియంత్రణలో ఎలాంటి రాజీ పడకుండా చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ఆదేశించారు. క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, పారదర్శకతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని, ప్రజా భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ సమర్థవంతంగా సేవలందించాలని ఎస్పీ సూచించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధికారులు తమపై ఉంచిన నమ్మకానికి జిల్లా ఎస్పీతో పాటు ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు పూర్తి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

# మున్నూరు కాపు నేత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్య పటేల్..

**- త్వరలో జిల్లా కమిటీ ఏర్పాటు చేస్తామని వెల్లడి**

ప్రజాదివాస్



మున్నూరు కాపు ఎల్లారెడ్డి నియోజకవర్గ కో-కన్వీనర్ కట్లకుంట్ల సుధాకర్ తల్లి మృతిపై తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం ఆయన సుధాకర్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా దేవయ్య పటేల్ మాట్లాడుతూ, మున్నూరు కాపు సంఘం బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కామారెడ్డి జిల్లాలో త్వరలోనే జిల్లా కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించి బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో స్థానిక కమిటీలను ఏర్పాటు చేసి, జిల్లా కమిటీని మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంఘ సభ్యుల సంక్షేమం, సామాజిక అభివృద్ధి, యువత ప్రోత్సాహం కోసం నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. మున్నూరు కాపు సమాజం ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు అనుమాల గంగయ్య, జిల్లా కో-కన్వీనర్ బండి ప్రవీణ్, బండారి శేఖర్, రామారెడ్డి సర్పంచ్, అశోక్, లింబాద్రి రాజు, అనుమాల రామ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పి & పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ కామారెడ్డి డివిజన్ జిల్లా అధ్యక్షుడిగా షేక్ అజీజ్ ఎన్నిక..

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రంలోని జీఎన్ఆర్ గార్డెన్లో శనివారం నిర్వహించిన ఆర్.ఎం.పి �డ పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశంలో కామారెడ్డి డివిజన్ జిల్లా అధ్యక్షుడిగా ప్రముఖ పి.ఎం.పి వైద్యులు షేక్ అజీజ్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వర్ రావు సమక్షంలో, కామారెడ్డి జిల్లా ఆర్.ఎం.పిడ పిఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు నిజ్జన విఠల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాచారెడ్డి మండలం సోమారంపేట గ్రామానికి చెందిన షేక్ అజీజ్కు డివిజన్ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన షేక్ అజీజ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన అసోసియేషన్ సభ్యులు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిధిలోని ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని అసోసియేషన్ను మరింత బలోపేతం చేసే దిశగా పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు, వివిధ మండలాల ప్రతినిధులు, వైద్య మిత్రులు షేక్ అజీజ్ను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హన్మంతరావు, హైదరాబాద్




గౌరవ అధ్యక్షుడు కంటే సాయిన్న, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మల్కాజిగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అశోక్ రాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతాల బుచ్చిరెడ్డి, దాసరి మాణిక్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో క్యూఆర్ కోడ్ తో కొత్త రేషన్ కార్డులు!

ప్రజాదివాస్




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే కొత్త రేషన్ కార్డులపై దృష్టి పెట్టింది, అందుకు అనుగుణంగా లబ్ధి దారులకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవు తోంది. రాష్ట్రవ్యాప్తం గా 1.05 కోట్లకు పైగా కుటుంబాల కోసం క్యూఆర్ కోడ్తో రూపొందించిన రేషన్ కార్డుల ప్రింటింగ్ ఇ ప్పటికే పూర్తయింది. ఈ కొత్త కార్డులను ఆయా జిల్లాలకు సైతం అధికార యం త్రాంగం చేరవేసింది. కార్డుల పంపిణీ తేదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖరారు చేయడమే మిగిలి ఉంది. సీఎం నిర్ణ యం తీసుకోగానే, ఆ తేదీ నుంచి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయను న్నట్లు పౌర సరఫ రాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ కొత్త స్మార్ట్?రేషన్ కార్డులను క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో తయారు చేశారు. ఫొటోపై కార్డు యజ మాని పేరు, అడ్రస్?లు ఉంటాయి. సీఎం రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి, ఫొటోలను కార్డుపై ముద్రించి నట్లు సమాచారం. ప్రస్తుతం రేషన్ కార్డులు కాగితం రూపంలో ఉన్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కార్డు రూపంలో రేషన్ కార్డులు రానుండటం ఇదే తొలిసారి. కార్డుపై క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటుంది. ఆ కోడ్ను స్కాన్ చేస్తే రేషన్ లబ్ధిదారులైన ఆ కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఇప్పటి వరకు బియ్యం, చక్కెర, గోధుమలు వంటి రేషన్ వస్తువుల్ని తీసుకున్న పూర్తి వివరాలు కనిపిస్తాయి.

# అనుమతి లేకుండా మద్యం సేవకు అవకాశం కల్పిస్తున్న హోటళ్ల మెస్లపై ఎక్సైజ్ శాఖ దాడులు..

**-లక్ష్మీ మెస్ నిర్వాహకుడిపై కేసు నమోదు**

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి శ్రీ ముకుంద్ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా మద్యం విక్రయాలు, మద్యం సేవకు అవకాశం కల్పిస్తున్న హోటళ్లు, మెస్లు, దాబాలపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. విశ్వసనీయ సమాచారం మేరకు డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఎదురుగా ఉన్న లక్ష్మీ మెస్ పై దాడి నిర్వహించగా, అక్కడ అనుమతి లేకుండా మద్యం సేవించేందుకు అవకాశం కల్పిస్తూ మెస్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో మెస్ నిర్వాహకుడు లింబయోల దిలీప్ రెడ్డిపై ఎక్సైజ్ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ మాట్లాడుతూ, కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని హోటళ్లు, మెస్లు, దాబాలు తదితర ప్రదేశాల్లో అనుమతి లేకుండా మద్యం విక్రయించడం లేదా మద్యం సేవించేందుకు అవకాశం కల్పించడం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. అలాంటి కార్యకలాపాలు గుర్తించినట్లయితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా మద్యం విక్రయాలు లేదా మద్యం సేవకు అవకాశం కల్పిస్తున్న




ప్రదేశాలపై ప్రజలు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ, ఎస్సై విక్రమ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఫరీద్, కానిస్టేబుళ్లు రాజు, దినేష్ పాల్గొన్నారు.

# ఆర్మూర్ కోర్టులో లోక్ అదాలత్

ప్రజాదివాస్





తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సహకారంతో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నేషనల్ లీగల్ సర్వీస్ ఆర్థరైటి - ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) ఆధ్వర్యంలో ఈరోజు ప్రత్యేక లోక్ అదాలత్ ను ఆర్మూర్ న్యాయస్థానంలో నిర్వహించడమైనది. ఈ లోక్ అదాలత్ లో కక్షిదారుల పరస్పర అంగీకారంతో పలు కేసులను పరిష్కరించడమైనది. ఈ యొక్క లోక్ అదాలత్ కు న్యాయమూర్తులు గా సీనియర్ సివిల్ జడ్జి పి. శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జి నెల్లి సరళ రాణి మరియు అదనపు జూనియర్ సివిల్ పి. భవ్యశ్రీ ఈ కేసుల పరిష్కారంలో ఇరుపక్షాలతో చర్చించి రాజీ కుదుర్చడమైనది. ఈ యొక్క ప్రత్యేక లోక్ అదాలత్ కు సభ్యులుగా ఆర్మూర్ కోర్టు న్యాయవాదులైన ఎండి. శిబ్గతుల్లా ఖాన్ సీనియర్ సివిల్ కోర్టుకు, ఐనారి అశోక్ జూనియర్ సివిల్ కోర్టుకు, జెస్సు అనిల్ కుమార్ అదనపు జూనియర్ సివిల్ కోర్టు కు సేవలను అందించడమైనది.

# ఆషాఢ మాస బోనాలకు ముస్తాబైన గ్రామదేవతల ఆలయాలు..



ప్రజాదివాస్

ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని దేవునిపల్లి గ్రామం భక్తి శోభతో కళకళలాడుతోంది. గ్రామదేవతలైన పోచమ్మ ఆలయం, పెద్దమ్మ ఆలయం, పోలేరమ్మ ఆలయాలు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలు, తోరణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి బోనాల ఉత్సవాలకు సిద్ధం చేశారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, శుభ్రత పనులు పూర్తి చేయగా, భక్తుల రాకతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. బోనాలు సమర్పించేందుకు మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో సిద్ధమవుతుండగా, గ్రామస్థులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆషాఢ మాసంలో గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక సంప్రదాయం. ఈ సందర్భంగా పోచమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ వంటి గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో పూజించి గ్రామానికి సుఖశాంతులు, పంటల సమృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించడం ఆనవాయితీ. అన్నారు.

# అణచివేతలపై ఉద్యమించక తప్పదు

- హక్కుల సాధనకు ఐక్యత అవసరం
- ఉపాధి హామీని నిర్వీర్యం చేయొద్దు
- గిరిజనుల సమస్యలపై రాజీలేని పోరాటం
- భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ప్రజాదివాస్

పాల్వంచ :: తెలంగాణ గిరిజన సమాఖ్య (టీజీఎస్) రాష్ట్ర మహాసభల ప్రారంభం సందర్భంగా పాల్వంచలో జరిగిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అడవిపై ఆధారపడి బతుకుతున్న గిరిజన బిడ్డలపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పాలకుల అణచివేత వైఖరిపై గిరిజన లోకం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ మహాసభల ద్వారా గిరిజనులపై సమగ్ర కార్యాచరణను రూపొందించి, రాబోయే రోజుల్లో బలమైన పోరాటాలు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తిగా కుంటుపడిందని, విద్యా, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల పేద గిరిజన విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోందని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినా గిరిజనుల బతుకుల్లో మార్పు రావడం లేదని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలకులంతా వారిని వాడుకుంటున్నారని విమర్శించారు. గిరిజన సబ్ ప్లాన్ నిధులను ఇతర రంగాలకు మళ్లించడాన్ని తక్షణమే ఆపాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని, శాసనసభ లోపలా, వెలుపలా వారి గొంతుకగా నిలుస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కొండంత అండగా ఉన్న ఉపాధి హామీ పథకం పేరు మార్చి, దానిని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి కల్పనను దెబ్బతీసే ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలను తిప్పికొట్టాలన్నారు. గిరిజనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఉపాధి హామీ నిధులను తగ్గించడం వల్ల వలసలు పెరిగిపోయే ప్రమాదం ఉందని, స్థానికంగానే పనిదినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఐటీడీఏల పనితీరును మెరుగుపరచాలని, స్థానిక సంస్థలకు నిధులు, విధులను బదిలీ చేయాలని కోరారు. అటవీ హక్కుల చట్టం 2006ను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. పోడు



భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలందరినీ ఏకం చేసి, హక్కుల సాధన కోసం అతిపెద్ద జాతీయ ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అజ్మీరా రామ్మూర్తి నాయక్, రామావత్ అంజయ్య నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, ముప్వ వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య నాయకులు జువారి రమేష్ నాయక్, స్వరూప, సొందు కుటుంబరావు, భూక్యా శ్రీనివాస్, బి వెంకట్, బానోతు రాంబాబు, గణేష్, వివిధ జిల్లాల ప్రతినిధులు, స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మద్యం సేవించిన ఇద్దరికీ 2 రోజులు జైలు శిక్ష




ప్రజాదివాస్

కొత్తగూడెం లీగల్:: అధికంగా మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ శనివారం (18/07/2026) తీర్పు చెప్పారు. వివరాలు ఇలా. పూసగూడెం సుబ్బనపల్లి కీ చెందిన పద్దాం నవీన్ అధికంగా 250% మద్యం సేవించి పాల్వంచ రూరల్ పోలీసులకు 29/6/2026 న పెద్దమ్మ గుడి దగ్గర పట్టుబడ్డాడు పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్ కేసు నమోదు చేసుకుని కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. రెండవ కేసులో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ జి.ప్రవీణ్ కుమార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర వాహన తనకి చేయుచుండగా ఇల్లందు లక్ష్మీ నగర్ కు చెందిన బెల్లం మధు కుమార్ అధికంగా 314% మద్యం సేవించి 28/6/2026 న పట్టుబడ్డాడు. ఇద్దరు కోర్టులో నేరము ఒప్పుకున్నందున ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. (పాల్వంచ రూరల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి ఏ .మోహన్ బాబు మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా సహకరించారు.నోట్ : మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేదే లేదని కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి రవికుమార్ గట్టిగా వార్నింగ్ ఇవ్వడం జరిగింది.

# మనుబోతులపాడు ఆదివాసి మహిళలపై దాడి చేసిన అటవీ అధికారులపై

- క్రిమినల్ కేసులు మరియు వారిని వెంటనే సస్పెండ్ చేయాలి
- ఆదివాసి సంఘాల జేఏసి డిమాండ్


ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, మనబోతులపాడు పంచాయతీ వేములూరు గ్రామంలో నిన్న జరిగిన పోడు భూముల సాగులో ఆదివాసుల పై అటవీ అధికారుల దాడులు దౌర్జన్యం పై నేడు ఆ యొక్క ఆదివాసీ పోడుసాగుదారులను ఆ గ్రామాన్ని సందర్శించిన ఆదివాసి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, మరియు జిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు అరె ప్రశాంత్, ఆదివాసి జిల్లా నాయకులు కొమరం వెంకటేశ్వర్లు వారితో పోడుభూమి సమస్యను



వారి గ్రామ సమస్యను అడిగి తెలుసుకున్నారు.నిన్నటి ఘటన చాలా దుర్మార్గమైనదని గత 30 ఏళ్ల నుండి సాగు చేస్తున్న పోడుభూమిని దాదాపు 35 హెక్టార్ల పోడుభూమిని లాక్కునే ప్రయత్నం భయభ్రాంతులకు గురి చేసినటువంటి అటవీ అధికారుల వల్ల 6 మహిళలకు తీవ్రగాయాలైనట్లు, అసభ్యంగా విచక్షణరహితంగా మహిళలు పై దాడి చేసినటువంటి అటవీ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారిపై క్రిమినల్, అత్యాచార కేసులు పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .ఆదివాసుల పక్షాన పోడుభూముల పై దాడులు చేయటం గాని భూములు లాక్కునే ప్రయత్నం ఆదివాసి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లాలో ఏ ఘటన జరిగిన అక్కడ వారి పక్షాన అండగా ఉంటామని స్పష్టం చేశారు. గాయాలు పాలైనటువంటి మహిళలను పరామర్శించి ఓదార్చారు. ఆ గ్రామంలో మౌలిక సదుపాయాలు మరియు పోడుభూములకు రక్షణగా సర్వేలు జరిపిన పోడు భూములకు రక్షణగా పట్టాలు వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్. పిఓ. చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# జేఈఈ అడ్వాన్స్డ్‌లో మాగల్లు విద్యార్థి ప్రతిభ



ప్రజాదివాస్

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మాగల్లు గ్రామానికి చెందిన కస్తాల జయదీప్ తండ్రి నూతనప్రసాద్ (17) 2026 జేఈఈ అడ్వాన్స్డ్‌లో ఉత్తీర్ణత సాధించి పశ్చిమ బెంగాల్‌లోని ప్రతిష్ఠాత్మక ఐఐటీ ఖరగ్‌పూర్‌లో మైనింగ్ బ్రాంచ్‌లో సీటు సాధించాడు ఈ సందర్భంగా 18-07-2026న నందిగామ బార్ అసోసియేషన్ హాల్‌లో జయదీప్‌ను నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి పి. శ్రీనివాసరావు నందిగామ ఆర్డీవో అనిల్ డీవైఈవో ఉప్పులూరి గురునాథం నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కరీముల్లా సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జడ్జి పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జయదీప్ మాగల్లు జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదివి 570 మార్కులు సాధించి నందిగామ మండలంలో ప్రతిభ కనబరిచాడని నందిగామ పట్టణంలోని కళాశాలలో ఇంటర్మీడియట్‌లో 970 మార్కులు సాధించి జేఈఈ అడ్వాన్స్డ్‌లో ఉత్తీర్ణత సాధించి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు సంపాదించడం అభినందనీయమన్నారు గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిష్ఠాత్మక ఐఐటీలో సీటు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు నందిగామ ఆర్డీవో మాట్లాడుతూ జయదీప్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేసే అత్యున్నత సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు జయదీప్‌ను సన్మానించిన న్యాయవాదులు అతని భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కరీముల్లా

# సింగూర్ ప్రభుత్వ పాఠశాల లో పోషక సమావేశం

- విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించిన ఉపాధ్యాయులు

ప్రజాదివాస్

సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులను ఆహ్వానించి తరగతి గదిలోకి ఆహ్వానించి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రతి చేయించారు అనంతరం పాఠశాల ఇన్చార్జిలు సత్యం మరియు ఉమారాణి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచితంగా ఇస్తుందని అన్నారు. త్వరలోనే ఉదయం పూట విద్యార్థులకు స్నాక్స్ ప్రారంభమవుతుందన్నారు. మరియు మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి నెల 6వ, 7వ తేదీలలో ఆన్లైన్ లోనే పరీక్షలు నిర్వహించడం జరిగినదీని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు, విద్యార్థులచే తమ పాఠ్యపుపకం నుండి ఒక భాగాన్ని చదివించడం, బ్లాక్ బోర్డుపై గణిత సమస్యలను చేయించడం మరియు విద్యార్థులు వేసిన చిత్రలను, తయారు చేసిన బొమ్మలను ప్రదర్శించడంతో విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితిస్తున్నాం అని అన్నారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిలను పెంచడంలో తమ వంతు సహకారంఅందివ్వగలరని అనగా 'ఇంటి వద్ద చదివించడం, హోం వర్క్ వహించడం ఖచ్చితంగా చేయించడం వంటి విషయాలపై శ్రద్ధ వహించాలి,విద్యార్థుల ఆరోగ్యం పట్ల, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలి మరి ఈ వర్షాకాలంలో వివిధ రోగాలను బారిన పడకుండా చూసుకోవాలని కోరారు,బడిఈడు కల్గిన - పిల్లలందరినీ పాఠశాలలోనే నమోదు చేయించాలని, బడిబయట ఎవరూ ఉండకూడదని, పాఠశాలకు రెగ్యులర్గా పిల్లలను పంపించే విధంగా చూడాలని అన్నారు,తల్లిదండ్రులచే ఆరు వాక్యాలు గల వాగ్దానాన్ని చేయించడం జరిగినది.ఆరు వాక్యాలలో ప్రదేని ఒక) కనీసం



ఒక వాగ్దానాన్ని ఎంచుకుని ఒక నెల పాటు పాటించాలి. ఈ వాగ్దానాన్ని బిగ్గరగా చదవాలని తెలపడం జరిగినది .చివరగా తల్లిదండ్రుల అభిప్రాయాలను చెప్పించడం జరిగిందని పాఠశాల హై స్కూల్ ఉపాధ్యాయులు ఇంచార్జి సత్యం, ప్రైమరి స్కూల్ ఉపాధ్యాయులు ఇంచార్జి ఉమరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అణచివేతలపై ఉద్యమించక తప్పదు

- హక్కుల సాధనకు ఐక్యత అవసరం
- ఉపాధి హామీని నిర్వీర్యం చేయొద్దు
- గిరిజనుల సమస్యలపై రాజీలేని పోరాటం
- భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ప్రజాదివాస్

పాల్వంచ :: తెలంగాణ గిరిజన సమాఖ్య (టీజీఎస్) రాష్ట్ర మహాసభల ప్రారంభం సందర్భంగా పాల్వంచలో జరిగిన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అడవిపై ఆధారపడి బతుకుతున్న గిరిజన బిడ్డలపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. పాలకుల అణచివేత వైఖరిపై గిరిజన లోకం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ మహాసభల ద్వారా గిరిజనులపై సమగ్ర కార్యాచరణను రూపొందించి, రాబోయే రోజుల్లో బలమైన పోరాటాలు నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తిగా కుంటుపడిందని, విద్యా, వైద్య రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ పరిధిలోని పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల పేద గిరిజన విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోందని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినా గిరిజనుల బతుకుల్లో మార్పు రావడం లేదని, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పాలకులంతా వారిని వాడుకుంటున్నారని విమర్శించారు. గిరిజన సబ్ ప్లాన్ నిధులను ఇతర రంగాలకు మళ్లించడాన్ని తక్షణమే ఆపాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని, శాసనసభ లోపలా, వెలుపలా వారి గొంతుకగా నిలుస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కొండంత అండగా ఉన్న ఉపాధి హామీ పథకం పేరు మార్చి, దానిని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి కల్పనను దెబ్బతీసే ఇలాంటి ప్రజావ్యతిరేక నిర్ణయాలను తిప్పికొట్టాలన్నారు. గిరిజనుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న తరుణంలో హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఉపాధి హామీ నిధులను తగ్గించడం వల్ల వలసలు పెరిగిపోయే ప్రమాదం ఉందని, స్థానికంగానే పనిదినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఐటీడీఏల పనితీరును మెరుగుపరచాలని, స్థానిక సంస్థలకు నిధులు, విధులను బదిలీ చేయాలని కోరారు. అటవీ హక్కుల చట్టం 2006ను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆదివాసీలందరినీ ఏకం చేసి, హక్కుల సాధన కోసం అతిపెద్ద జాతీయ ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అజ్మీరా రామ్మూర్తి నాయక్, రామావత్ అంజయ్య నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్ సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, నారాటి ప్రసాద్, సరిరెడ్డి పుల్లారెడ్డి, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, మువ్వ వెంకటేశ్వర్లు, గిరిజన సమాఖ్య నాయకులు జువారి రమేష్ నాయక్, స్వరూప, సొందు కుటుంబరావు, భూక్యా శ్రీనివాస్, బి వెంకట్, బానోతు రాంబాబు, గణేష్, వివిధ జిల్లాల ప్రతినిధులు, స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యధిక మద్యం సేవించిన ఇద్దరికీ 2 రోజులు జైలు శిక్ష




ప్రజాదివాస్

కొత్తగూడెం లీగల్:: అధికంగా మద్యం సేవించిన ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి.రవికుమార్ శనివారం (18/07/2026) తీర్పు చెప్పారు. వివరాలు ఇలా. పూసగూడెం సుబ్బనపల్లి కీ చెందిన పద్దాం నవీన్ అధికంగా 250% మద్యం సేవించి పాల్వంచ రూరల్ పోలీసులకు 29/6/2026 న పెద్దమ్మ గుడి దగ్గర పట్టుబడ్డాడు పాల్వంచ రూరల్ ఎస్సై బి సురేష్ కేసు నమోదు చేసుకుని కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేశారు. రెండవ కేసులో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ జి.ప్రవీణ్ కుమార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ దగ్గర వాహన తనకి చేయుచుండగా ఇల్లందు లక్ష్మీ నగర్ కు చెందిన బెల్లం మధు కుమార్ అధికంగా 314% మద్యం సేవించి 28/6/2026 న పట్టుబడ్డాడు. ఇద్దరు కోర్టులో నేరము ఒప్పుకున్నందున ఇద్దరికీ రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. (పాల్వంచ రూరల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ పిసి ఏ .మోహన్ బాబు మరియు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోర్ట్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా సహకరించారు.నోట్ : మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించేదే లేదని కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ బి రవికుమార్ గట్టిగా వార్నింగ్ ఇవ్వడం జరిగింది.

# మనుబోతులపాడు ఆదివాసి మహిళలపై దాడి చేసిన అటవీ అధికారులపై

- క్రిమినల్ కేసులు మరియు వారిని వెంటనే సస్పెండ్ చేయాలి
- ఆదివాసి సంఘాల జేఏసి డిమాండ్


ప్రజాదివాస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, మనబోతులపాడు పంచాయతీ వేములూరు గ్రామంలో నిన్న జరిగిన పోడు భూముల సాగులో ఆదివాసుల పై అటవీ అధికారుల దాడులు దౌర్జన్యం పై నేడు ఆ యొక్క ఆదివాసీ పోడుసాగుదారులను ఆ గ్రామాన్ని సందర్శించిన ఆదివాసి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, మరియు జిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు అరె ప్రశాంత్, ఆదివాసి జిల్లా నాయకులు కొమరం వెంకటేశ్వర్లు వారితో పోడుభూమి సమస్యను



వారి గ్రామ సమస్యను అడిగి తెలుసుకున్నారు.నిన్నటి ఘటన చాలా దుర్మార్గమైనదని గత 30 ఏళ్ల నుండి సాగు చేస్తున్న పోడుభూమిని దాదాపు 35 హెక్టార్ల పోడుభూమిని లాక్కునే ప్రయత్నం భయభ్రాంతులకు గురి చేసినటువంటి అటవీ అధికారుల వల్ల 6 మహిళలకు తీవ్రగాయాలైనట్లు, అసభ్యంగా విచక్షణరహితంగా మహిళలు పై దాడి చేసినటువంటి అటవీ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని వారిపై క్రిమినల్, అత్యాచార కేసులు పెట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .ఆదివాసుల పక్షాన పోడుభూముల పై దాడులు చేయటం గాని భూములు లాక్కునే ప్రయత్నం ఆదివాసి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లాలో ఏ ఘటన జరిగిన అక్కడ వారి పక్షాన అండగా ఉంటామని స్పష్టం చేశారు. గాయాలు పాలైనటువంటి మహిళలను పరామర్శించి ఓదార్చారు. ఆ గ్రామంలో మౌలిక సదుపాయాలు మరియు పోడుభూములకు రక్షణగా సర్వేలు జరిపిన పోడు భూములకు రక్షణగా పట్టాలు వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్. పిఓ. చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో మాగల్లు విద్యార్థి ప్రతిభ



ప్రజాదివాస్

ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం మాగల్లు గ్రామానికి చెందిన కస్తాల జయదీప్ తండ్రి నూతనప్రసాద్ (17) 2026 జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణత సాధించి పశ్చిమ బెంగాల్‌లోని ప్రతిష్ఠాత్మక ఐఐటీ ఖరగ్‌పూర్‌లో మైనింగ్ బ్రాంచ్‌లో సీటు సాధించాడు ఈ సందర్భంగా 18-07-2026న నందిగామ బార్ అసోసియేషన్ హాల్‌లో జయదీప్‌ను నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి పి. శ్రీనివాసరావు నందిగామ ఆర్డీవో అనిల్ డీవైఈవో ఉప్పులూరి గురునాథం నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కరీముల్లా సీనియర్ జూనియర్ న్యాయవాదులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా జడ్జి పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జయదీప్ మాగల్లు జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదివి 570 మార్కులు సాధించి నందిగామ మండలంలో ప్రతిభ కనబరిచాడని నందిగామ పట్టణంలోని కళాశాలలో ఇంటర్మీడియట్‌లో 970 మార్కులు సాధించి జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తీర్ణత సాధించి ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సీటు సంపాదించడం అభినందనీయమన్నారు గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిష్ఠాత్మక ఐఐటీలో సీటు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు నందిగామ ఆర్డీవో మాట్లాడుతూ జయదీప్ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి దేశానికి సేవ చేసే అత్యున్నత సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు జయదీప్‌ను సన్మానించిన న్యాయవాదులు అతని భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ కరీముల్లా

# సింగూర్ ప్రభుత్వ పాఠశాల లో పోషక సమావేశం

- విద్యార్థుల తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించిన ఉపాధ్యాయులు

ప్రజాదివాస్

సమావేశానికి వచ్చిన తల్లిదండ్రులను ఆహ్వానించి తరగతి గదిలోకి ఆహ్వానించి విద్యార్థుల తల్లిదండ్రుల ప్రతి చేయించారు అనంతరం పాఠశాల ఇన్చార్జిలు సత్యం మరియు ఉమారాణి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచితంగా ఇస్తుందని అన్నారు. త్వరలోనే ఉదయం పూట విద్యార్థులకు స్నాక్స్ ప్రారంభమవుతుందన్నారు. మరియు మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రతి నెల 6వ్త్ర, 7వ్త్ర తేదీలలో ఆన్లైన్ లోనే పరీక్షలు నిర్వహించడం జరిగినదీని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు, విద్యార్థులచే తమ పాఠ్యపుకం నుండి ఒక భాగాన్ని చదివించడం, బ్లాక్ బోర్డుపై గణిత సమస్యలను చేయించడం మరియు విద్యార్థులు వేసిన చిత్రలను, తయారు చేసిన బొమ్మలను ప్రదర్శించడంతో విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితిస్తున్నాం అని అన్నారు. విద్యార్థుల అభ్యసనా స్థాయిలను పెంచడంలో తమ వంతు సహకారంఅందివ్వగలరని అనగా 'ఇంటి వద్ద చదివించడం, హోం వర్క్ వహించడం ఖచ్చితంగా చేయించడం వంటి విషయాలపై శ్రద్ధ వహించాలి,విద్యార్థుల ఆరోగ్యం పట్ల, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలి మరి ఈ వర్షాకాలంలో వివిధ రోగాలను బారిన పడకుండా చూసుకోవాలని కోరారు,బడిఈడు కల్గిన - పిల్లలందరినీ పాఠశాలలోనే నమోదు చేయించాలని, బడిబయట ఎవరూ ఉండకూడదని, పాఠశాలకు రెగ్యులర్గా పిల్లలను పంపించే విధంగా చూడాలని అన్నారు,తల్లిదండ్రులచే ఆరు వాక్యాలు గల వాగ్దానాన్ని చేయించడం జరిగినది.ఆరు వాక్యాలలో (ప్రదేని ఒక) కనీసం




ఒక వాగ్దానాన్ని ఎంచుకుని ఒక నెల పాటు పాటించాలి. ఈ వాగ్దానాన్ని బిగ్గరగా చదవాలని తెలపడం జరిగినది .చివరగా తల్లిదండ్రుల అభిప్రాయాలను చెప్పించడం జరిగిందని పాఠశాల హై స్కూల్ ఉపాధ్యాయులు ఇంచార్జి సత్యం, ప్రైమరి స్కూల్ ఉపాధ్యాయులు ఇంచార్జి ఉమరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం ఎమ్మెల్యే జారె, ఎంపీ రఘురామిరెడ్డి

ప్రజాదివాస్

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మరియు ఉమ్మడి జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి దమ్మపేట మండలంలోని నాచారం, వడ్లగూడెం, మారప్పగూడెం పంచాయితీ పరిధిలోని పాత చీపురుగూడెం, కొత్త చీపురుగూడెం గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్ల అభివృద్ధి పనులను ప్రజాపతినిధులు,అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు అదేవిధంగా ఆయా గ్రామాల్లోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా అందజేశారు.అనంతరం నాచారం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లను, వడ్లగూడెం గ్రామంలో 15 లక్షలతో



అడ్డూరి చిన్న నాగేశ్వరరావు ఇల్లునుంచి తూతా జగన్ ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అదేవిధంగా మారప్పగూడెం పంచాయితీ పాత చీపురుగూడెం గ్రామంలో 5 లక్షలతో నిర్మించిన పంచాయితీ సీసీ రోడ్డు నుంచి కోర్స గంగరాజు ఇంటి వరకు సీసి రోడ్లు మరియు కొత్త చిపురుగూడెం గ్రామంలో ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి పూర్ణయ్య ఇంటి వరకు గల సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో దోహదపడతాయన్నారు అభివృద్ధి పనులు ప్రజలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు అధికారులు, జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# ధర్మారం మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**- రూ.20 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన తెలంగాణ హక్కుల కోసం పార్లమెంట్‌లో గట్టిగా పోరాడతాం : ఎంపీ వంశీకృష్ణ**

ప్రజాదివాస్

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు రూ.20 లక్షల నిధులతో పలు బోర్లు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, ధర్మపురి--కోటిలింగాల ఆలయాలకు వేల ఏళ్ల చరిత్ర ఉందని, ఈ ప్రాంతాన్ని "టెంపుల్ సిటీ"గా అభివృద్ధి చేసి ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేస్తూ ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు.రాజకీయ అంశాలపై స్పందిస్తూ, అయోధ్య రామాలయ నిర్మాణంలో భారీ అవినీతి ఆరోపణలు ఉన్నాయని, రాముడి పేరును బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. అలాగే, పార్లమెంట్‌లో మెజారిటీ కోసం ఇతర పార్టీల ఎంపీలను ఆకర్షించే రాజకీయాలు జరుగుతున్నాయని సీబీఐ, ఈడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్ష నాయకులను బెదిరించడానికి వినియోగిస్తున్నారని ఆరోపించారు.సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణకు రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, రాష్ట్ర హక్కులు, అభివృద్ధి అంశాలపై గట్టిగా పోరాడి కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పాలకుర్తి చిన్న రాజేశం గౌడ్ అమరగోని అంజయ్య గౌడ్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే అనారోగ్యంతో చికిత్స పొందుతున్న గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు బొమ్మగాని తిరుపతి గౌడ్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్



కాంగ్రెస్ పార్టీ నాయకులు కాడే సూర్యనారాయణ, స్వామి పాలకుర్తి రాజేశం గౌడ్ సత్తయ్య గౌడ్ దేశాయి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**

**- రైజ్ హర్--2026 మహిళా సాధికారత సదస్సులో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

ప్రజాదివాస్

మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్, రెడ్ హిల్స్ లో తెలంగాణ ఎస్సీ/ఎస్టీ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎస్ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రైజ్ హర్--26 మహిళా సాధికారత సదస్సు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ,మహిళల సంక్షేమం, సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలు ఎల్లప్పుడూ పాజిటివ్ ఎనర్జీతో ముందుకు సాగాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పే బ్యాక్ టూ సొసైటీని ప్రతి ఒక్కరిని



అలవర్చుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ జాతీయ గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను మరింత బలోపేతం చేస్తూ మహిళల్లో పొదుపు, స్వయం ఉపాధి, పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు జీవితాంతం నిత్య విద్యార్థులుగా నేర్చుకుంటూ ముందుకు సాగాలని, ముఖ్యంగా ఎస్సీ మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, నాయకత్వ రంగాల్లో మరింత ముందుకు వచ్చి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ ప్రతిభను చాటుకుని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ప్రజాదివాస్

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి హరితాంధ్ర నిర్మాణంలో భాగస్వాములు కావాలి బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటిన ప్రభుత్వ విప్ నందిగామ పట్టణంలోని 7వ వార్డు కొత్త బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు కూటమి నాయకులతో కలిసి బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిశుభ్రంగా పచ్చదనంతో నింపాలనే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తోందన్నారు పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించి హరిత విప్లవంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు పచ్చదనం పెరగడం వల్ల కాలుష్యం తగ్గడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని పేర్కొన్నారు ప్రభుత్వం చేపడుతున్న పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు ప్రజలు యువత స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు సమష్టిగా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖల అధికారులు కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# జన్మభూమి మన ఊరు కార్యక్రమంతో గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



ప్రజాదివాస్

హనుమంతుపాలెంలో డొంక రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యం నందిగామ పట్టణ పరిధిలోని హనుమంతుపాలెం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో భాగంగా హనుమంతుపాలెం మెయిన్ రోడ్డు నుండి ఎన్ఎస్పీ కాలువ వరకు వెళ్లే డొంక రహదారికి ఇరువైపులా ఉన్న కంప చెట్ల తొలగింపు మరమ్మత్తుల పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు కూటమి నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రజలు నిత్యం ఉపయోగించే రహదారులను సురక్షితంగా సౌకర్యవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన పనులను వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు డొంక రహదారికి ఇరువైపులా పెరిగిన కంప చెట్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వెంటనే పనులను ప్రారంభించడం జరిగిందన్నారు జన్మభూమి మన ఊరు కార్యక్రమం ద్వారా గ్రామాల సమస్యలను నేరుగా గుర్తించి శాశ్వత పరిష్కారాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రజా సంక్షేమం పారదర్శక పాలనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ సంబంధిత శాఖల అధికారులు రైతులు కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు